వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం 5 సెప్టెంబరు 2026

## ఆరేపల్లి ఇస్కాన్ ఆలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 04 (వాయిస్ టుడే): వేములవాడ అర్బన్ మండలం ఆరేపల్లి గ్రామం లోని ఇస్కాన్ ఆలయం లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనం గా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భం గా ఆలయం లో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు శ్రీ కృష్ణుడి ని దర్శించుకున్నారు. ఇస్కాన్ వేములవాడ ఆధ్వర్యం లో జరిగిన వేడుకల్లో భాగంగా మంగళహారతి, దర్శన హారతి, సంకీర్తన కార్యక్రమాలతో పాటు శ్రీ కృష్ణుడి కి మహాభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని భజనలు, సంకీర్తనల్లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భం గా ఆలయాన్ని ప్రత్యేకం గా అలంకరించడం తో పాటు భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిం చారు.కృష్ణాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధల తో ముగిశాయి. ఈ సందర్భం గా ఇస్కాన్ నిర్వాహకులు భక్తులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.



## 17వ పోలీస్ బెటాలియన్‌లో ఘనంగా పోలీస్ అసోసియేషన్ ఎన్నికలు

**ఆర్ఐ కృష్ణయ్య అధ్యక్షుడిగా ఎన్నిక**

**నూతన కార్యవర్గానికి కమాండెంట్ ఛటర్జీ అభినందనలు**

రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 4 (వాయిస్ టుడే): సుదీర్ఘ విరామం అనంతరం తెలంగాణ స్టేట్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ (౹+ఙాూ) ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యం లో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 17వ పోలీస్ బెటాలియన్‌లో శుక్రవారం పోలీస్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి.

రాష్ట్ర విభజన, జిల్లాల పునర్వ్య వస్థీకరణ, జీవో 317 బదిలీలు, కొత్త కమిషనరేట్ల ఏర్పాటు తదితర పరిపాలనా కారణాల వల్ల గత కొన్నేళ్లు గా పోలీస్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించలేకపోయారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన సంఘం అవసరమని భావించిన తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఎన్నికలను త్వరితగతిన నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.డీజీపీ ఆదేశాల మేరకు 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ శ్రీ పి.జె.పి.సి. ఛటర్జీ ఆధ్వర్యం లో బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించారు. బెటాలియన్ కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకుని అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పూల మొక్కలు అందించి అభినందిం చిన కమాండెంట్ నూతనం గా ఎన్నికైన అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి. ఛటర్జీ అభినందించారు. ఈ సందర్భం గా వారికి పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారంలో అసోసియేషన్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కమాండెంట్ సూచించారు.నూతనం గా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎంపీ సీఎం రమేష్ కుటుంబ సభ్యులతో ముక్కంటిశ్వరుడు దర్శించుకున్నాడు

శ్రీకాళహస్తి(వాయిస్ టుడే)సెప్టెంబర్ 04: శ్రీకాళహస్తి దేవస్థానాన్ని ఎంపీ సీఎం రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వీరిని శ్రీకాళహస్తిఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఆలయ ఈవో బి కే వెంకటేశ్వర్లు పలకమండలి చైర్మన్ కొట్టేసాయి లు,దక్షిణ గోపురంవద్ద వేద పండితులతో కలసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక స్వామి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు నిర్వహించగా సీఎం రమేష్ జ్ఞానప్రసూనాం బా సమేత వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు దర్శనానంతరం గురు దక్షిణామూర్తి వద్ద ఆలయ వేదపండితుల ఆశీర్వాదం ఇవ్వగ స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ అధికారులు సీఎం రమేష్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి తమ అమ్మవా గారి ఊరు కాబట్టి ఇక్కడికి వచ్చినప్పుడల్లా శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకుంటున్నానని తెలియజేశారు,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట ఇచ్చినప్రకారం రెండు సంవత్సరాలలోనే గోదావరి జలాలను తమ అనకాపల్లి నియోజకవర్గానికి తీసుకురావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, ఈ గోదావరి జలాలతో రాష్ట్రమంతట నీటి కొరత లేకుండా రైతులకు ప్రజలకు లబ్ధిదాకంగా ఉంటుందని తెలియజేశారు, బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి దేవస్థానం ఆలయ అధికారులు శ్రీకాళహస్తి దేవస్థానని అద్భుతంగా అభివృద్ధి చేశారని వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ,తాను ఎన్నో ఎలాగా శ్రీకాళహస్తి దేవస్థానానికి సుంద్రీకరణ చేయడానికి ఆసక్తి చెబుతున్నానని ఇప్పుడు కోటి రూపాయల పైచీలకు దక్షిణామూర్తి వద్ద ఆధ్యాత్మిక వాతావరణం రూపొందించే విధంగా నిర్మాణం చేపట్టేందుకు తాను కార్యాచరణ చేపట్టనన్నానని, దీనికి శ్రీకాళహస్యం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సహకరించవలసిందిగా కోరారు .కేంద్ర ప్రభుత్వం దేవాలయాలకు అందజేస్తున్న ప్రసాద్ స్కీమ్ ద్వారా అధిక నిధులను శ్రీకాళహస్తి దేవస్థానానికి తీసుకుని వచ్చి శ్రీకాళహస్తి దేవస్థానన్నీ అభివృద్ధిపరిచే విధంగా త్వరలోనే కార్యాచరణ చేపడతామని, తద్వారా శ్రీకాళహస్తి దేవస్థానం మరింత స్వభాయానంగా ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు సౌకర్యాలు కల్పించే విధంగా వీలవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.



## శ్రీకృష్ణుడికి ప్రత్యేక ప్రజలు నిర్వహించిన ఎమ్మెల్యే యార్లగడ్డ

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): మంచిని కాపాడేందుకు, చెడును అంతం చేసేందుకు శ్రీకృష్ణ పరమాత్ముడు అవతరించారని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని ప్రసాదంపాడు గ్రామంలో యాదవ్ యూత్, రామవరప్పాడు గ్రామంలో యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వివిధ రకాల పుష్పాలతో శ్రీకృష్ణుని విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ మహావిష్ణువు ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణావతారం ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిందన్నారు. అధర్మం పెరిగిన ప్రతిసారీ దైవం అవతరించి ధర్మాన్ని స్థాపిస్తుందనే సందేశాన్ని శ్రీకృష్ణుని జీవితం ప్రపంచానికి చాటిందని చెప్పారు.

## జహీరాబాద్‌లో కాంగ్రెస్ నాయకత్వంలో భారీ బైక్ ర్యాలీ

**ప్రజా పాలన 1000 రోజుల సంబరాలు**

**ముఖ్య అతిథులుగా జహీరాబాద్ మాజీ మంత్రి డాక్టర్ ఎ. చంద్రశేఖర్**



జహీరాబాద్ వాయిస్ టుడే సెప్టెంబర్ 04: తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా, జహీరాబాద్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఎ. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ ఉత్సాహభరిత.. వాతావరణంలో....సాగింది సుభాష్ గంజ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీలో డాక్టర్ ఎ. చంద్రశేఖర్ స్వయంగా పాల్గొని నాయకులు, శ్రేణుల్లో నూతనోత్సాహం నింపారు. తొలుత భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుమార్ హోటల్ మీదుగా కరెంట్ ఆఫీస్ సర్కిల్ వరకు భారీ కాన్వాయ్, ద్విచక్ర వాహనాలతో ర్యాలీ కొనసాగింది.?ఈ సందర్భంగా డాక్టర్ ఎ. చంద్రశేఖర్.మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని కొనియాడారు. ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం పథకం, పేదల సొంతింటి కల నెరవేర్చే 'ఇందిరమ్మ ఇళ్లు', గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం (మహాలక్ష్మి పథకం), 'ఇందిరా మహిళా శక్తి' ద్వారా డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పెట్రోల్ బంకుల కేటాయింపు వంటి విప్లవాత్మక పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమానికి మరింత పెద్దపీట వేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు మహమ్మద్ యూనుస్, అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్, ముజాఫర్ హుస్సేన్, మండల అధ్యక్షులు హుగ్గెల్లి రాములు, సువర్ణ-మల్లన్న పాటిల్, ఉదయ్ శంకర్ పాటిల్, పవన్ రాథోడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు కండేం నర్సింలు, కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కిస్టాపూర్‌లో గోదాముకు భూమిపూజ.. నర్సింహనగర్ తండాలో ఇందిరమ్మ ఇళ్లకు , గోదాము నిర్మాణానికి శ్రీకారం

**లోకేశ్వరం మండలంలో అభివృద్ధి పనులకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భూమిపూజ**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 04: నిర్మల్ జిల్లా:లోకేశ్వరం మండలంలో అభివృద్ధి పనులకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శ్రీకారం చుట్టారు. శుక్రవారం కిస్టాపూర్ గ్రామంలో గోదాము నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాల్లో గోదాముల నిర్మాణంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు పండించిన ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు గోదాములు ఉపయోగపడతాయని, పంటను వెంటనే తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితి తగ్గుతుందని పేర్కొన్నారు. అవసరమైన సమయంలో పంటను విక్రయించుకునే అవకాశం కలగడంతో రైతులకు మెరుగైన ధర లభించేలా గోదాములు దోహదపడతాయని అన్నారు.అనంతరం నర్సింహనగర్ తండాలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అలాగే కొత్తగా నిర్మించనున్న మరో ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేశారు. తండాలో గోదాము నిర్మాణానికి కూడా భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సోన్ మండల కేంద్రంలో ప్రజా పాలన 1000 రోజుల విజయోత్సవ వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 04: నిర్మల్ జిల్లా:సోన్ మండల కేంద్రంలో ప్రజా పాలన 1000 రోజుల విజయోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం వందల రోజుల పాలన పూర్తి చేసుకున్న శుభసందర్భంగా మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మొయినుద్దీన్ మరియు సీనియర్ నాయకులు రాజనర్సింహ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి నేటి వరకు కేవలం సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని కొనియాడారు. పేద, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను మరియు ప్రతిష్టాత్మకమైన అభివృద్ధి పనులను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు.ముఖ్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు నేరుగా అందేలా పారదర్శకమైన పాలన సాగుతోందని వివరించారు. రాబోయే రోజుల్లో కూడా ఈ ప్రజా ప్రభుత్వం మండలంలోని గ్రామాల రూపురేఖలను మార్చడమే కాకుండా, మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుందని తెలిపారు. ఈ విజయోత్సవ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు మండల ముఖ్య నాయకులు, పదాధికారులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు



## శ్రీకృష్ణాష్టమి సందర్భంగా మురళీకృష్ణ టెంపుల్‌ను దర్శించుకున్న మాజీ మంత్రి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 04: శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శుక్రవారం నిర్మల్ టౌన్ గాంధీ చౌక్‌లోని శ్రీ మురళీకృష్ణ ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొని, ఆలయ అర్చకుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం రాంరావ్ బాగ్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని కూడా సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీకృష్ణ పరమాత్మను ప్రార్థించినట్లు తెలిపారు. ధర్మాన్ని, సత్యాన్ని, మంచితనాన్ని ఆచరించాలనే సందేశాన్ని శ్రీకృష్ణ పరమాత్మ తన జీవితంతో ప్రపంచానికి అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మేడారం అపరణ ప్రదీప్ కోపషన్ మెంబెర్స్, ధర్మాజీ రాజేందర్ ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్, మూడు సు సత్యనారాయణ డిసిసి అధికార ప్రతినిధి, ఆకుల హరీష్ నిర్మల్ టౌన్ అధ్యక్షులు, లక్కాకుల హరీష్ కౌన్సిలర్, రామకృష్ణ మాజీ కౌన్సిలర్, పీవీ రమణ రెడ్డి పి ఎ సి స్ చైర్మన్, మల్లేష్ యాదవ్ నిర్మల్ మండల్ అధ్యక్షులు, గంగారెడ్డి మాజీ ఆత్మ చైర్మన్, శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్, రమేష్ రెడ్డి మాజీ సర్పంచ్,రవి కిరణ్, వినయ్,భక్తులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పాక్ పట్లలో గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 04: నిర్మల్ జిల్లా సొన్ మండలం పాక్ పట్ల గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ వనమాల ఆధ్వర్యంలో చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలతో సందడి చేశారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు శ్రీకృష్ణుని జీవిత విశేషాలను తెలియజేస్తూ ప్రయాసించిన పాటలు నృత్యాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంగన్వాడీ టీచర్ వనమాల గ్రామస్తులు పాల్గొన్నారు



## దీక్ష చేస్తున్న రైతులకు మద్దతు తెలిపిన సిపిఐ నాయకులు

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): రైతులకు ధాన్యము బకాయిలను వెంటనే చెల్లించాలి అని గన్నవరం సిపిఐ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో గత ఐదు రోజుల నుండి రైతులు రిలే నిరాహార దీక్ష చేస్తున్న రైతులకు శుక్రవారం సిపిఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ ఆరుగాలం పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రం ద్వారా తోలిన రైతులు వేల్పూరి వెంకట నాగు 213 బస్తాలు అంగి రేకుల బిక్షయ 18 బస్తాలు జల సూత్రం రామాంజనేయులు 33 బస్తాలు సోమిశెట్టి కోటేశ్వరరావు 88 బస్తాలు అంగిరేకుల పవన్ కుమార్ 15 బస్తాలు పి శ్రీను 68 బస్తాలు 68 బస్తాలు తోట నాగభూషణం 18 బస్తాలు నున్న శంకర్ 68 బస్తాలు నున్న శోభనాద్రి 17 బస్తాలు బొడ్డు నాగ దుర్గ 14 బస్తాలు 11 మందికి రైతుల డబ్బులు 6.80 లక్షలు రూపాయలు చేతులు మారి రైతులు అన్యాయం చేశారని విమర్శించారు. అధికారులకు విన్నవించిన పట్టించుకోని అధికారులు ఎంతో కష్టపడి అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తే రైతు రోడ్డును పాలు చేస్తున్నారని విమర్శించారు. రైతులు అప్పులు తీర్చలేక ఆత్మహత్య చరణమని అంటున్నారని అన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**